క్లుప్తంగా

ప్రతి ఇంటా సంక్షేమ కాంతులు



దద్దాలకు స్వాగతం పలుకుతున్న మహిళలు

పీసీపల్లి: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు దరిచేరాయని వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. మండలంలోని వెంగళాపురం, నేరేడుపల్లి, తూర్పు పోతవరం, పడమర పోతవరంతో పాటు 10 గ్రామాల్లో మంగళవారం రాత్రి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈయన వెంట మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి, ఎంపీపీ అత్యాల జఘన్య, జెడ్పీటీసీ లక్ష్మీకాంతం ఓకేరెడ్డి, ఎంపీటీసీ కొండారెడ్డి, ఎర్రమ్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, కోటిరెడ్డి, పిచ్చిరెడ్డి, యెగేష్‌రెడ్డి , గాలి నాగేశ్వరరావు,మూలే రాజశేఖర్, పరిమి వెంకట్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన పొగాకు బేళ్లు తీసుకురావాలి

టంగుటూరు: పొగాకు రైతులు మార్కెట్‌కు అనుగుణంగా గ్రేడింగ్ చేసిన బేళ్లను మాత్రమే వేలానికి తీసుకురావాలని టుబాకో బోర్డు చైర్మన్ యశ్వంత్ కుమార్ కోరారు. స్థానిక వేలం కేంద్రాన్ని ప్రాంతీయ అధికారి లక్ష్మణరావుతో కలిసి బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భముగా రైతులతో సమావేశం నిర్వహించి సమస్యలు తెలుసుకున్నారు. అనధికారికంగా పొగాకు అమ్మరాదని రైతులకు స్పష్టం చేశారు. ఎస్జీఓ సిద్ధరాజు, రైతుల అధ్యక్షులు పాతుల నరసింహారావు, బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.

రామసుబ్బమ్మకు నివాళి



నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డి

వెలిగండ్ల: జెడ్పీటీసీల సంఘ జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి తల్లి గుంటక రామసుబ్బమ్మ అంత్యక్రియలు బుధవారం స్వగ్రామమైన వెదుళ్లచెరువులో ఘనంగా నిర్వహించారు. జెడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్, మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి, టీడీపీ అభ్యర్థి ఉగ్ర నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ ముక్కు జయరామిరెడ్డి, వెలిగండ్ల మాజీ జెడ్పీటీసీ రామన తిరుపతిరెడ్డి, కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కదిరి పార్థసారథి, వైఎస్సార్‌సీపీ నాయకులు వై నాగూర్‌యాదవ్, టి. దేవసహాయం, కటికల వెంకటరత్నం, యెలికె రమణయ్య, సర్పంచ్ టి. సురేష్‌బాబు, పామూరు మండల కన్వీనర్ గంగసాని హుస్సేన్‌రెడ్డి, వెలిగండ్ల మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం గుంటక రామసుబ్బయ్య భౌతికకాయానికి నివాళులర్పించారు. కుటుంబానికి సంతాపం వ్యక్తం చేశారు.

పవర్ లిఫ్టింగ్‌లో రమ్యకు స్వర్ణం



బంగారు పతకం అందుకుంటున్న రమ్య

జరుగుమల్లి: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో మండల పరిధిలోని కె.బిట్రగుంట కేజీబీవీ విద్యార్థి బంగారు పతకం సాధించింది. 67 వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 2023–24 పవర్ లిఫ్టింగ్ పోటీలు గత నెల 30, 31 తేదీల్లో ఎన్‌టీఆర్ జిల్లా చిలకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగాయి. ఈ పోటీల్లో అండర్ 19, 76 కేజీల విభాగంలో బండి రమ్య బంగారు పతకం సాధించి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ విద్యార్థి మండల పరిధిలోని కె.బిట్రగుంట కేజీబీవీ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతోంది. బండి రమ్యను ప్రిన్సిపల్ స్రవంతి, పీఈటీ హెప్సీబా, కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

అవ్వాతాతల అవస్థలు



సింగరాయకొండ పంచాయతీ కార్యాలయం వద్ద



టంగుటూరు 1వ సచివాలయం వద్ద వృద్ధుల పడిగాపులు



సోమరాజుపల్లి పంచాయతీలో మజ్జిగ పంపిణీ చేస్తున్న యన్నాబత్తిన చిన్నా



పీసీపల్లి: సచివాలయాల వద్ద పడిగాపులు కాస్తున్న వృద్ధులు



జరుగుమల్లిలో వేచి చూస్తున్న వృద్ధులు

- పింఛన్ కోసం పండుటాకుల పడిగాపులు

పొన్నలూరు/మర్రిపూడి/జరుగుమల్లి: కొండపి నియోజకవర్గంలో పింఛనుదారులు నానా అవస్థలు అనుభవించారు. వలంటీర్లతో పింఛను పంపిణీ చేయకుండా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి అడ్డుకున్న టీడీపీ కూటమిని వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు తూర్పారబట్టారు. అనారోగ్యంతో ఉన్నవారు సైతం తీవ్రం తప్పనిసరి స్థితిలో పింఛను తీసుకునేందుకు ప్రయాసపడుతూ వచ్చారు. మర్రిపూడి మండలం కూచిపూడి గ్రామానికి చెందిన వృద్ధురాలు నక్కా చిన్నమ్మి పింఛను కోసం వెళ్లి కింద పడటంతో స్వల్ప గాయాలయ్యాయి. సింగరాయకొండ మండలం సోమరాజుపల్లి పంచాయతీలో వైఎస్సార్ సీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యన్నాబత్తిన చిన్నా, సర్పంచ్ యన్నాబత్తిన సరోజ కుమారుడు డాక్టర్ యన్నాబత్తిన కార్తీక్ పింఛన్‌దారులకు మజ్జిగ పంపిణీ చేశారు. కొండపి, పొన్నలూరు మండలాల్లోనూ పింఛనుదారులు తీవ్ర అవస్థలు పడ్డారు.

కనిగిరి రూరల్/వెలిగండ్ల/: ప్రతి నెలా ఒకటో తేదీనే ఠంచన్‌గా ఇంటికి వచ్చే పింఛన్ ఈ నెల వృద్ధులు పడిగాపులు కాశారు. గంటల తరబడి కార్యాలయం వద్ద నిరీక్షించాల్సి వచ్చింది. టీడీపీ అధినేత చంద్రబాబు రాజకీయ కుట్రకు పండుటాకులు బలవుతున్నారు. ప్రతి నెల ఇంటికి వచ్చి పింఛన్ నగదు అందచేసేందుకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో గత ఐదేళ్లుగా అమలు చేసిన వలంటీర్ వ్యవస్థపై పచ్చనేతలు చేసిన కుట్రపై పింఛన్‌దారులు భగ్గుమంటున్నారు. చంద్రబాబు నాయుడికి మా ఉసురు తగులుతుందని వృద్ధులు, వితంతులు, పింఛన్ దారులంతా టీడీపీపై మండిపడ్డారు. కిలోమీటర్లు నడిచివచ్చి ఉదయం నుంచి సచివాలయాల వద్ద పడిగాపులు గాయాల్సి వచ్చిందని వృద్ధులు ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని చోట్ల సచివాలయాల వద్ద టెంట్లు కూడా ఏర్పాటు చేయలేదు. వృద్ధులకు, ముసలివాళ్లకు నీళ్లు కూడా పెట్టక పోవడంతో మంది టెండల్లో తల్లడిల్లి పోయారు. మధ్యాహ్నం 3 గంటల తర్వాత పింఛన్ల పంపిణీ ప్రారంభమైంది.

తగిన బుద్ధి చెప్తా :



మాది కొత్తూరు. సచివాలయానికి రావాలంటే కిలోమీటర్ దూరం నడిచి వెళ్లాలి. నాకు కళ్లు సరిగ్గా కన్పించవు, నడవలేను. అడుగు తీసి అడుగు వేయాలంటే ఇంకో మనిషి కావాలి. పింఛన్ నగదు కోసం రెండుసార్లు సచివాలయానికి తిరిగాను. నా కుమారుడు పని వదులుకొని నాకోసం పొద్దున్నుంచి నాతోనే ఉన్నాడు. ఇలాంటి అవస్థలు పడటానికి కారణమైన చంద్రబాబు త్వరలో జరిగే ఎన్నికల్లో ఓటుతో తగిన బుద్ధి చెప్తా.

తమ్మినేని లక్ష్మమ్మ, కొత్తూరు, కనిగిరి

మూడు కిలోమీటర్లు నడిచి వచ్చా:



మాది గోకులం పంచాయతీ జిల్లెల్లపాడు. మా ముసలాయన చనిపోయినప్పటి నుంచి వితంతు పింఛన్ వస్తోంది. ఈ ఐదేళ్ల నుంచి వలంటీర్లు ఇంటికే వచ్చి పింఛన్ నగదును ప్రతి నెల ఒకటో తేదీనే ఇస్తున్నారు. వలంటీర్ల లేకపోయేసరికి 3 కిలోమీటర్లు మా ఊరి నుంచి సచివాలయం ఉండే వెలిగండ్ల రావాల్సి వచ్చింది. తీరా ఇక్కడకు వచ్చినా ఎవ్వరూ పట్టించుకోలేదు. గంటల తరబడి చెట్ల కింద కూర్చొని ఎదురుచూశాం.

ఈర్ల పిచ్చమ్మ, జిల్లెళ్లపాడు

సంక్షేమ పథకాల రారాజు జగనన్న



ఇంటింటి ప్రచారంలో దద్దాల మంజు భార్గవి తదితరులు

కనిగిరి రూరల్: టీడీపీ నేతలు దుర్మార్గంగా చేసిన కుట్రతో పింఛన్ల లబ్ధిదారులు అవస్థలు పడాల్సి వస్తోందని వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ సతీమణి దద్దాల మంజు భార్గవి అన్నారు. పట్టణంలోని 3వ వార్డులో బుధవారం ఇంటింటికి వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచార కార్యక్రమం కౌన్సిలర్ పెన్నా నాగమ్మ, పెన్నా ఏడుకొండలు ఆధ్వర్యంలో జరిగింది. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, వాసవీ సత్ర సముదాయ జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు బసిరెడ్డి పిచ్చిరెడ్డి, పల్నాటి పద్మ, కనమర్ల బాలకృష్ణారెడ్డి, ఎస్‌కే మీరావలి, ఎస్‌కే రసూల, కోటేశ్వరరావు, రవీంద్ర, కృష్ణారెడ్డి, ఖాశిం పీరా, ఇబ్రహీం, ఖాశింసా, వెంకటేశ్వర్లు, డబ్బుకొట్టు రవీ, సాయి, సాకం రామకృష్ణా, షరీఫ్, నాలీ వెంకటేశ్వర్లు, దద్దాల మాలకొండయ్య, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు తమ్మినేని సుజాత, పి పద్మ, చెరుకూరి చిన కాశయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, ఎంపీపీ ప్రకాశం

కనిగిరి రూరల్: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే సంక్షేమ పాలన జరిగిందని ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి అన్నారు. మండలంలోని బడుగులేరు, గానుగపెంట గ్రామాల్లో గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ సరళమ్మ, ఎంపీటీసీ పాపనబోయిన కోటమ్మ, సేవాదళ్ అధ్యక్షుడు శ్రీహరిరెడ్డి, సంగటి మహేంద్రా, సర్పంచ్‌లు, నేతలు పాల్గొన్నారు.

కోడ్ ఉల్లంఘించిన టీడీపీ నేతలు



తూర్పునాయుడుపాలెంలో దోలా ఇంటిపై ఫ్లెక్సీ

టంగుటూరు: టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి స్వామి, ఆ పార్టీ నాయకులు యథేచ్ఛగా ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడుతున్నారు. తూర్పునాయుడుపాలెంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి స్వామి తన ఇంటిపై ఫ్లెక్సీ ఇప్పటికీ తొలగించలేదు. అలాగే అనుమతి లేకుండా సింగరాయకొండ రోడ్డులో ఉన్న పార్టీ కార్యాలయానికి పసుపు రంగును తొలగించలేదు. పొందూరు గ్రామంలో ఓసీ, ఎస్సీ శ్మశాన వాటికలు పసుపు రంగులో దర్శనమిస్తున్నాయి. సచివాలయంలో వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేస్తుంటే టీడీపీ నేతలైన ఎంపీటీసీ పమిడి నాగేశ్వరరావు, సర్పంచి పిల్లి కోటిలింగం అక్కడే కూర్చున్నారు. పింఛనుదారులను సముదాయిస్తూ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారు. టంగుటూరు 1వ సచివాలయంలో పింఛన్ల పంపిణీ సమయంలో టీడీపీ మండల నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, సర్పంచి భర్త కూర్చుని పింఛనుదారులను ప్రలోభాలకు గురిచేస్తూ, పింఛన్లు అడ్డుకున్నది తమవాళ్లు కాదని చెప్పే ప్రయత్నం చేశారు. విలేకరులు ఫొటోలు తీయడాన్ని గమనించి అక్కడి నుంచి జారుకున్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఒక్క వైఎస్సార్ సీపీకి మాత్రమేనా? టీడీపీ నాయకులకు వర్తించదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



టంగుటూరు 1వ సచివాలయంలో కూర్చుని ఉన్న టీడీపీ నాయకులు

స్థలాన్ని పరిశీలించిన దద్దాల

కనిగిరి రూరల్: రంజాన్ మాసం సందర్భంగా కనిగిరి పట్టణం, రూరల్ గ్రామాల్లోని ముస్లింలకు ఈ నెల 5న శుక్రవారం వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో కనిగిరిలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయనున్నారు. పట్టణంలోని 8వ వార్డు (పాత 4వ వార్డు) అలీ మసీద్ సమీపంలోని డాక్టర్ గురుబ్రహ్మం స్థలంలో విందు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ తెలిపారు. స్థలాన్ని దద్దాల నారాయణ, ఇతర నేతలు పరిశీలించారు. ఇఫ్తార్ విందుకు వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి హాజరు కానున్నారు.

వెలిగండ్ల హైస్కూల్‌కి విరాళం

వెలిగండ్ల: కనిగిరి మండలం పాతపాడు గ్రామానికి చెందిన ఎన్ఐఆర్ మార్తాల శ్రీనాథ్‌రెడ్డి వెలిగండ్ల హైస్కూల్‌కి రూ.లక్ష విరాళం అందజేశారు. వెలిగండ్ల హైస్కూల్‌లో 6 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న 10 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5 వేలు రూ.50 వేలు అందజేశారు. హైస్కూల్‌కి అవసరమైన ప్రింటర్, స్కూల్ బెల్, కుర్చీల కోసం రూ.50 వేల విరాళం అందజేశారు. ఎంఈఓ దేవిరెడ్డి రామిరెడ్డి, హెచ్‌ఎం బి.రాఘవాచారి, ఉపాధ్యాయులు వెంకట్రామయ్య పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిక

- పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన మంత్రి సురేష్



మంత్రి సురేష్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు

పొన్నలూరు: రాష్ట్రంలోని పేద ప్రజల అభివృద్ధే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి అభ్యర్థి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. మండలంలోని నాగిరెడ్డిపాలెం ఎస్టీ కాలనీకి చెందిన ఇండ్లా లక్ష్మయ్య, కొమరగిరి లింగయ్య కుటుంబ సభ్యులు బుధవారం టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి మంత్రి సురేష్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలతో పాటు అన్ని వర్గాల్లోని పేద ప్రజల సంక్షేమమం కోసం సీఎం జగన్ నిత్యం శ్రమిస్తున్నారన్నారు. సంక్షేమ పాలన నచ్చే ప్రతిపక్షాల కార్యకర్తలు స్వచ్ఛందంగా వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎస్టీ సెల్ కార్యవర్గ సభ్యురాలు ఇండ్లా శీనమ్మ, మాజీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, మూలే కృష్ణారెడ్డి, కంటు వెంకటేశ్వర్లు, ఎనిమిరెడ్డి మాల్యాద్రిరెడ్డి, సిరిగిరి మాల్యాద్రిరెడ్డి, పాలూరి శ్రీనివాసులరెడ్డి, గంటినపల్లి చంద్రశేఖర్, నూతలపాటి శివనారాయణ, ఇండ్లా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నాయకుడికి మంత్రి పరామర్శ



శీలం రామును పరామర్శిస్తున్న మంత్రి సురేష్



పబ్బిశెట్టి మృతదేహానికి నివాళులర్పించిన మంత్రి సురేష్

సింగరాయకొండ(మర్రిపూడి): వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి శీలం రామును మంత్రి, వైఎస్సార్‌సీపీ కొండపి అసెంబ్లీ అభ్యర్థి ఆదిమూలపు సురేష్ బుధవారం పరామర్శించారు. ఇటీవల ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రాము చికిత్స అనంతరం సింగరాయకొండలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ప్రమాదానికి గల కారణాలు, యోగక్షేమాలు తెలుసుకున్న మంత్రి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మంత్రి వెంట పఠాన్ రియాజ్, పంతగాని వెంకటేశ్వర్లు, ముక్కపూడి సత్యన్నారాయణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య నాయకుడి మృతికి నివాళి

సింగరాయకొండలోని కరేటివారి వీధిలో నివసిస్తున్న ఆర్యవైశ్య సంఘ నాయకుడు పబ్బిశెట్టి వెంకటేశ్వర్లు అనారోగ్య కారణాలతో మృతి చెందారు. బుధవారం ఆయన భౌతికకాయానికి మంత్రి ఆదిమూలపు సురేష్ పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. గాదంశెట్టి గుప్తా, సోమిశెట్టి సురేష్, గంగిశెట్టి రత్తయ్య తదితరులు ఉన్నారు.

రోడ్డు నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి



అనుములకొండవద్ద తారురోడ్డు నిర్మాణాన్ని పరిశీలిస్తున్న క్యూసీ నెల్లూరు ఈఈ శివారెడ్డి

పామూరు: నాణ్యతా ప్రమాణాలు పాటించి తారు రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని క్వాలిటీ కంట్రోల్ నెల్లూరు ఈఈ వైవీ శివారెడ్డి అన్నారు. మండలంలోని అనుములకొండ నుంచి కందుల పాపాయవారిపాలెం వరకు రూ.3.10 కోట్ల నాబార్డ్ నిధులతో వేయనున్న 2.8 కిలోమీటర్లమేర తారురోడ్డు, 340 మీటర్ల సీసీరోడ్డు పనులను బుధవారం క్వాలిటీ కంట్రోల్ నెల్లూరు ఈఈ శివారెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణంలో ఉన్న రోడ్డు నాణ్యతను, పనులను పరిశీలించినట్లు, నిబంధనలకు అనుగుణంగా పనులు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే రెండు లేయర్లు వేసినట్లు తెలిపారు. రోడ్డు నిర్మాణ పనులను నిర్దేశిత సమయంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని కాంట్రాక్టర్ గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డికి సూచించారు. ఆయన వెంట క్యూసీ కందుకూరు డీఈ జి.చంద్రమౌళి, క్యూసీ నెల్లూరు ఏఈ కె.శ్రీనివాసులు, పంచాయతీరాజ్ కనిగిరి డీఈఈ కే.ఆదిశేషు, పీఆర్ పీఐయు వెలిగండ్ల ఏఈఈ కె.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఆత్మీయ సమావేశాలు



సీఎస్‌పురంలో ఆత్మీయ సభా ప్రాంగణ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



సమావేశం ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న నేతలు

పీసీపల్లి: వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ ఆత్మీయ సమావేశం గురువారం ఉదయం 8:30 గంటలకు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ ఏర్పాట్లను ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ, పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, మండల కన్వీనర్ జి.బొర్రారెడ్డి, జెడ్పీటీసీ లక్ష్మకాంతం ఓకేరెడ్డి, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, గోపాల్‌రెడ్డి, సూరసాని మోహన్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి పరిశీలించారు.

సీఎస్‌పురం(పామూరు): వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశం గురువారం మధ్యాహ్నం 2 గంటలకు స్థానిక డీజీపేట రోడ్డులో నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ హాజరవుతారన్నారు. అదే విధంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యనారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు హాజరవుతారన్నారు. ఈ సందర్భంగా సభా ప్రాంగణ పనులను వారు పరిశీలించారు. జేసీఎస్ మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్.బుజ్జి, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు బొర్రాజు రమణయ్య, బొట్లా చిరంజీవి, రమణయ్య, రాజారత్నం పాల్గొన్నారు.

పామూరు: వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ ఆత్మీయ సమావేశం గురువారం స్థానిక విరువూరు రోడ్డులో సాయంత్రం 4:30 గంటలకు జరుగుతుందని పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డిలు తెలిపారు. రాత్రికి రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశామన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముస్లింలు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

కనిగిరి రూరల్: హనుమంతునిపాడు మండలంలో 5వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నారు. అదే విధంగా సాయంత్రం 4.30 గంటల నుంచి 8 గంటల వరకు కనిగిరి పట్టణ, రూరల్ పార్టీ శ్రేణుల ఆత్మీయ సమావేశం, తర్వాత ఇఫ్తార్ విందు నిర్వహించనున్నారు.

అభివృద్ధి, సంక్షేమమే అజెండా



జగ్గరాజుపాలెంలో మహిళలతో మాట్లాడుతున్న మంత్రి ఆదిమూలపు సురేష్

మర్రిపూడి: అభివృద్ధి సంక్షేమమే వైఎస్సార్ సీపీ అజెండా అని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. బుధవారం జగ్గరాజుపాలెం, వీరారెడ్డిపాలెం, మర్రిపూడి, నర్సరాజుపాలెం గ్రామాలల్లో పల్లెపల్లెకు సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ పేదలకు సంక్షేమ లబ్ధి చేకూరుస్తుంటే.. చంద్రబాబునాయుడు మాత్రం ఎలా అడ్డుకోవాలా అని చూస్తున్నాడని విమర్శించారు. వలంటీర్ల ద్వారా పింఛను పంపిణీ చేయకుండా కుట్రలు చేసింది చంద్రబాబే అని మంత్రి దుయ్యబట్టారు. రానున్న ఎన్నికల్లో సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కొండపి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యకర్తలు సైనికుల్లా కలిసికట్టుగా పని చేసి కొండపి వైఎస్సార్ సీపీ ఎగురవేయాలని కోరారు. కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం ఏర్పాటుచేసి వారి సమస్యలు తెలుసుకుని అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో దొడ్డాలి మల్లికార్జున, మాకినేని సుధారాణి వెంకట్రావు, బోగసముద్రం విజయభాస్కర్‌రెడ్డి, ఇనుకొల్లు సుబ్బారెడ్డి, బోద రమణారెడ్డి, టీవీ భాస్కర్‌రెడ్డి, మాచేపల్లి నాగయ్య, మొల్లల శివరామిరెడ్డి, పూనూరి సంజీవరెడ్డి, ఎస్‌కే నాసర్‌వలి, లగడపాటి మాధవ, కముజుల బ్రహ్మారెడ్డి, యాళ్ల హనుమంతరావు, కదిరి భాస్కర్, ఇనుకొల్లు శ్రీనివాసరెడ్డి, వనిపెంట మల్లికార్జునరెడ్డి, సీహెచ్ వెంకటేశ్వరరెడ్డి, బి.నర్సింహారావు, కోండ్రు ఇజ్రాయిల్, గురిజాల యేబు, కోండ్రు సాల్మన్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.